**PARUCHURI TIRUPATHI GOUD**

| సా | I | II | III | IV | V | VI | VII | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| మా | | | | | | | | |
| గ్రే | | | | | | | | |

# FORMATIVE - IV

## TELUGU

6వ తరగతి మార్కులు: 20

విద్యార్థి పేరు:.......................................................................... వ. సంఖ్య:.........................

1. **మంచి చేతి వ్రాత** **1మా.**

క్రింది వాక్యాన్ని అందంగా వ్రాయండి

నేలమీద నడవడమంటే నాకు మహా చిరాకు. అందుకే తేనెటీగనై రెక్కలూపుకుంటూ అందమైన తోటకి వెళతా.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

2. **తప్పులు లేకుండా చదవడం** **2 మా.**

క్రింది పేరాని దోషరహితంగా, విరామచిహ్నాలు పాటిస్తూ, అర్థవంతంగా, ధారాళంగా చదవాలి (నేనైతే పేజినెం.115)

శిల్పిని కావాలని నాకు బలమైన కోరిక ఉంది. మూలనపడి ఉన్న రాళ్ళతోముచ్చటైన శిల్పాలను చెక్కవచ్చు. రాయి నా మాట వింటుంది. ఏది కమ్మంటే అది అవుతుంది. నా శిల్పాలు చరిత్ర సాక్షిగా నిలిచిపోతాయి. ఎందరికో కనువిందు చేస్తాయి. వాటిని చూసినవారు మెచ్చుకుంటుంటే నా శ్రమ ఫలించినందుకు మనసు నిండిపోతుంది.

3. **తప్పులు లేకుండా రాయడం : (ఉక్తలేఖనం)** **3 మా.**

సిలబస్ అనుసరించి 6 పదాలు ఇవ్వాలి.

1. 2.

3. 4.

5. 6.

4. **అవగాహన-ప్రతిస్పందన :**

**క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **4 మా.**

హనుమంతుడు శ్రీరాముని సేవకుడైన వానరుడు. ఇతని తల్లి అంజన. తండ్రి కేసరి. ఇతడు మహా బుద్ధిమంతుడు. బలవంతుడు. గొప్ప పండితుడు. శ్రీరామునితో సుగ్రీవునికి స్నేహం

కూర్చినవాడు ఇతడే. సముద్రాన్ని దాటి లంకలో ప్రవేశించి సీత జాడ తెలుసుకొన్నవాడు ఇతడే. యుద్ధంలో రావణ సైన్యంలోని వీరులను సంహరించాడు. లక్ష్మణుడు మూర్ఛపోయినపుడు సంజీవని పర్వతాన్ని తెచ్చి అతని ప్రాణాన్ని కాపాడాడు.

ప్రశ్నలు :

1 హనుమంతుని తల్లిదండ్రులు ఎవరు ?

2 వానరుడు ఎవరి సేవకుడు ?

3 హనుమంతుడు ఎవరెవరికి స్నేహం కుదిర్చాడు ?

4 ఏ పర్వతాన్ని తెచ్చి లక్ష్మణుని ప్రాణాలను కాపాడాడు ?

5. **సన్నివేశాన్ని సొంతమాటలలో వివరించడం :** **5 మా.**

పూవు మనిషికి ఎలాంటి సందేశమిస్తుందో మీ సొంతమాటలలో వ్రాయండి.

6. **వ్యాకరణాంశములు :** **5మా.**

1. పర్యావరణ పరిరక్షణకు <u>తరువులను</u> విరివిగాపెంచాలి.
(గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి)
2. విద్యార్థి <u>నిత్యము</u> పాఠశాలకు హాజరు కావాలి.
(గీతగీసిన పదానికి వికృతి పదం వ్రాయండి)
3. తెలుగులో పంచకావ్యాలు ఉన్నాయి.
(ఈ వాక్యంలో ద్విగు సమాసాన్ని గుర్తించండి.)
4. ఈ క్రింది సంధి పదాన్ని విడదీయండి.
చేతికందిన : .......................... + ........................
5. ఆమె ముఖం చంద్రబింబంలాగా అందంగా ఉన్నది.
(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి.)

| సా | I | II | III | IV | V | VI | VII | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| మా | | | | | | | | |
| గ్రే | | | | | | | | |

# FORMATIVE - IV
## TELUGU

**7వ తరగతి** **మార్కులు: 20**

**విద్యార్థి పేరు:........................................................................... వ. సంఖ్య:.........................**

1. **మంచి చేతి వ్రాత** **1 మా.**

క్రింది వాక్యాన్ని అందంగా వ్రాయండి

జానపద కళల్లో ఎంతో ప్రాచుర్యం పొందినది బుర్రకథ. తరతరాలుగా ప్రజాచైతన్యంలో ఈ కళారూపం కీలకపాత్ర పోషించింది.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. **తప్పులు లేకుండా చదవడం** **2 మా.**

క్రింది పేరాని దోషరహితంగా, విరామచిహ్నాలు పాటిస్తూ, అర్థవంతంగా, ధారాళంగా చదవాలి (కరపత్రం పేజినెం.123)

నిఘంటువులిచ్చిన నిర్వచనాలను బట్టి కరపత్రంలో సమకాలీన విషయాసక్తి, వాస్తవదృక్పథం, వివాదాత్మక విషయ ప్రతిపాదన, సాంస్కృతిక స్థితి, సాహిత్యపు విలువ, నిర్భయత్వం, చిత్తశుద్ధి మొదలైన లక్షణాలు తప్పనిసరిగా ఉండాలి.

3. **తప్పులు లేకుండా రాయడం : (ఉక్తలేఖనం)** **3 మా.**

సిలబస్ అనుసరించి 6 పదాలు ఇవ్వాలి.

1. 2.

3. 4.

5. 6.

4. **అవగాహన-ప్రతిస్పందన :**

**క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **4 మా.**

చేతిలో అనువుగా ఒదిగి ఒక విషయానికి సంబంధించిన వివరణను ఇచ్చే కాగితాన్నే 'కరపత్రం' అనవచ్చు. కరపత్రం సంస్కృతపదం. చేతిలోని కాగితమని దీని అర్థం. దీన్నే ఆంగ్లంలో 'పాంప్లెట్' అంటారు. పదిమందికి తెలియవలసిన విషయంతో కూడుకున్నదే కరపత్రం. ఒక వ్యక్తి ఒక

విషయాన్ని మరొకరికి తెలియబరచడానికి ఒక కాగితం మీద రాసి పంపవచ్చు.

ప్రశ్నలు :

1 కరపత్రం అనే పదం ఏ భాషకు సంబంధించినది ?

2 కరపత్రం అంటే ఏమిటి ?

3 ఇంగ్లీషులో కరపత్రాన్ని ఏమంటారు ?

4 కరపత్రాలను వేటిమీద రాసి పంపుతారు ?

**5. సన్నివేశాన్ని సొంతమాటలలో వివరించడం : 5 మా.**

సీత ఇష్టాలు పాఠం ఆధారంగా మీ ఇష్టాలను సొంతమాటల్లో వ్రాయండి.

**6. వ్యాకరణాంశములు : 5మా.**

1. ఆహా ! ఎంత బాగుందో !

   (ఈ వాక్యం ఏ రకమైన వాక్యమో రాయండి.)

2. అనుమత్యర్థ వాక్యానికి సంబంధించిన ఉదాహరణ వ్రాయండి.

3. హరికథ చెప్పే వాళ్ళను ఏమంటారు ?

4. కంటికి రెప్పలా - సొంతవాక్యం వ్రాయండి.

5. విజయం సాధించు : (సొంతవాక్యం వ్రాయండి)

| సా | I | II | III | IV | V | VI | VII | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| మా | | | | | | | | |
| గ్రే | | | | | | | | |

# FORMATIVE - IV

## TELUGU

8వ తరగతి　　　　మార్కులు: 20

**విద్యార్థి పేరు:.................................................................................... వ. సంఖ్య:...........................**

**1. మంచి చేతి వ్రాత** **1మా.**

క్రింది వాక్యాన్ని అందంగా వ్రాయండి

వైఫల్యాన్ని ఎదుర్కోవడం కాదు. వైఫల్యం నుంచి ఏం నేర్చుకున్నామనేది ముఖ్యం.

.......................................................................................................................................

.......................................................................................................................................

**2. తప్పులు లేకుండా చదవడం** **2 మా.**

క్రింది పేరాని దోషరహితంగా, విరామచిహ్నాలు పాటిస్తూ, అర్థవంతంగా, ధారాళంగా చదవాలి

(భూదానం పేజినెం.128)

శంకరాచార్యులు, మహావీరుడు, బుద్ధుడు, కబీర్, చైతన్యుడు, నామదేవ్ వంటివాళ్ళు భారతదేశంలో కాలినడకన తిరిగారు. వారు కావాలనుకుంటే గుర్రాలమీద తిరగగలిగేవారే. కాని వారంతా వేగంగా నడిచే వాహనాన్ని అభిలషించలేదు. ప్రజల ఆలోచన ప్రక్రియలో మార్పు తేవాలని వారు కోరుకోవడమే అందుకు కారణం.

**3. తప్పులు లేకుండా రాయడం : (ఉక్తలేఖనం)** **3 మా.**

సిలబస్ అనుసరించి 6 పదాలు ఇవ్వాలి.

1.　　　　2.

3.　　　　4.

5.　　　　6.

**4. అవగాహన-ప్రతిస్పందన :**

**క్రింది పద్యమును చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **4 మా.**

దేశభక్తి మఱియు దేశ సమగ్రత
ప్రజల నాడులయందు ప్రబలి ప్రబలి
కర్మభూమి యగు నఖండ భారత మహా
క్షితిని నెగురు ప్రగతి కేతనమ్ము.

ప్రశ్నలు :

1 ఏ భావాలు ప్రజల్లో వ్యాపించాలి ?

2 భారతభూమి ఎటువంటిది ?

3 భారతదేశంలో ఎటువంటి జెండా ఎగరాలని కవి కోరుకున్నాడు ?

4 పద్యం ఆధారంగా ఒకప్రశ్నను తయారుచేయండి.

**5. సన్నివేశాన్ని సొంతమాటలలో వివరించడం :** **5 మా.**

నీవే ప్రజా ప్రతినిధివి అయితే దేశం కోసం ఏమి చేస్తావు ?

**6. భాషాంశాలు - వ్యాకరణాంశములు :** **5మా.**

1. మా పాఠశాలలో గణతంత్ర దినోత్సవం నాడు జాతీయ<u>కేతనాన్ని</u> ఎగురవేస్తాం. (గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి)

2. భూమిపై మొక్కలు బాగా పెంచితే పుడమి పచ్చగా శోభిల్లడమేకాక అవని అందంగా ఉంటుంది. (పర్యాయ పదాలను గుర్తించండి.)

3. మంచివారి హృదయంలో భగవంతుడుంటాడు. అందరి ఎదలో ప్రేమ ఉండాలి. (ప్రకృతి-వికృతులను గుర్తించండి)

4. ‘‘సర్వోదయం’’ విడదీసి సంధిపేరు వ్రాయండి.

5. భగవంతుడు నా మాటలకు శక్తిని ప్రసాదించాడు. (కర్తరీ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా వ్రాయండి)

| సా | I | II | III | IV | V | VI | VII | Total |
|---|---|---|---|---|---|---|---|---|
| మా | | | | | | | | |
| గ్రే | | | | | | | | |

# FORMATIVE - IV

**TELUGU**

**9వ తరగతి** **మార్కులు: 20**

**విద్యార్థి పేరు:............................................................................... వ. సంఖ్య:..........................**

1. **మంచి చేతి వ్రాత** **1మా.**

క్రింది వాక్యాన్ని అందంగా వ్రాయండి

సత్ప్రవర్తన వల్లనే దుఃఖం నశిస్తుంది. సుఖం వృద్ధి చెందుతుంది.

.....................................................................................................................................

.....................................................................................................................................

2. **తప్పులు లేకుండా చదవడం** **2 మా.**

క్రింది పేరాని దోషరహితంగా, విరామచిహ్నాలు పాటిస్తూ, అర్థవంతంగా, ధారాళంగా చదవాలి

(ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి, పేజినెం.135)

ప్రకాశం జిల్లా ఒంగోలులో ఒక సాధారణ కుటుంబంలో జూన్ 19న జన్మించిన భద్రిరాజు కృష్ణమూర్తి చిన్నారి, పొన్నారి చిరుత కూకటినాడే శ్రీనాథుని ప్రౌఢ శైలిని తలపిస్తూ 300 వృత్త పద్యాల్లో "మాతృ సందేశు" అనే కావ్యంను రచించి పెద్దల మన్ననలను పొందారు. అలాగే "పితృ స్మృతి"మీద ఆయన రాసిన పద్యాలు కంట తడి పెట్టిస్తాయి.

3. **తప్పులు లేకుండా రాయడం : (ఉక్తలేఖనం)** **3 మా.**

సిలబస్ అనుసరించి 6 పదాలు ఇవ్వాలి.

1. 2.

3. 4.

5. 6.

4. **అవగాహన-ప్రతిస్పందన :**

**క్రింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **4 మా.**

వారణాసిని బ్రహ్మదత్తుడు పరిపాలిస్తున్నప్పుడు బోధిసత్త్వుడు ఐదువందలమంది శిష్యులతో హిమాలయాలలో ఉండేవాడు. ఒకసారి ఎండలు బాగాకాసి అన్నిచోట్లా నీరు ఎండిపోయింది. జంతువులు నీళ్ళు దొరక్క అల్లాడిపోయాయి. శిష్యులలో ఒకడు వాటి దప్పిక తీర్చడం కోసం ఒక తొట్టె తయారుచేసి, దూరంగా ఉన్న నీళ్ళను తెచ్చి ఆ తొట్టెలో పోసేవాడు. జంతువులు వచ్చి ఆ నీరు తాగుతుండటంతో శిష్యుడికి పండ్లు తెచ్చుకోవడానికి కూడా తీరిక చిక్కలేదు. ఇది చూసి జంతువులన్నీ పళ్ళు తెచ్చి అతనికిచ్చేవి. వాటిని శిష్యులందరూ తృప్తిగా తినేవాళ్లు.

ప్రశ్నలు :

1 వారణాసిని ఎవరు పరిపాలిస్తున్నారు ?

2 జంతువులు ఎందుకు అల్లాడిపోయేవి ?

3 ఈ కథ ద్వారా మీరు గ్రహించినదేమిటి ?

4 ఈ పేరా ననుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి.

**5. సన్నివేశాన్ని సొంతమాటలలో వివరించడం : 5 మా.**

"రైతు హృదయం నిర్మలమైనది" దీనిపై మీ అభిప్రాయం ఏమిటి ?

**6. భాషాంశాలు - వ్యాకరణాంశములు : 5మా.**

1. అన్ని వృత్తులలో <u>పావన</u>మైనది వ్యవసాయం. (గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి)

2. ఉవిద తన హక్కులకోసం పోరాటంలో భాగంగా నారీ లోకాన్ని చైతన్యపరచి మహిళ అంటే ఏమిటో నిరూపించుకుంటున్నది.(పర్యాయ పదాలను గుర్తించండి.)

3. నేడు ధరకు విపరీతంగా ధర పెరిగి పోయింది.
(ధర పదానికి నానార్థాలు వ్రాయండి)

4. "సచ్ఛీలురు" సమాస పదానికి విగ్రహవాక్యం వ్రాసి, సమాసం పేరును గుర్తించండి.

5. ఒకే ఒక్క ఆవు <u>తిరిగిరాలేదు</u> (వ్యతిరేకార్థక వాక్యంలో వ్రాయండి.)